


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 198, పేజీలు - 08

బుధవారం, డిసెంబర్ 31, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగదు

## - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**- తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జర్నలిస్టు సంఘాల జేఏసీ)కి హామీ**



**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** గతంలో ఇచ్చిన అక్రిడిటేషన్ కార్డుల కంటే అధికంగా ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి చిన్న అన్యాయం జరగనివ్వబోమని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను కలిసిన జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జర్నలిస్టు సంఘాల జేఏసీ నాయకులతో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, అందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని మరో జీవో తెస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

డెస్క్ పనిచేసే వారికి, ఫీల్డ్ లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మంత్రిని కలిసిన జేఏసీ కన్వీనర్లు కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, మామిడి సోమయ్య, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, గౌటి రామకృష్ణ, రాణా ప్రతాప్, కీర్తి సంతోష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

### జేఏసీ డిమాండ్స్

1) రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలి.
2) చిన్న వార్తాపత్రికలు, కేబుల్ ఛానెళ్లు మరియు యం-ఛానల్ కాకుండా ఇతర వార్తాపత్రికలకు, ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి.
3) రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా, డెస్క్ జర్నలిస్టులు కూడా అన్ని జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలి.
4) తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయింది. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధం. దానిని తొలగించాలి.
5) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి.
6) తెల్ల రేషన్ కార్డులను వెంటనే అందించాలి.
7) జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య మరియు ఉచిత వైద్యం వెంటనే అందించాలని సంబంధిత విభాగాలకు అధికారిక ఆదేశాలు జారీ చేయాలి.

8) జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యాలు కల్పించాలి.
9) 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ నెలకు రూ. 12,000 పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి.
10)జర్నలిస్టులకు దేశవ్యాప్తంగా రైల్వే ఫ్రీ పాసులు కల్పించాలి.
11)దేశవ్యాప్తంగావెహికల్ టోల్గేట్ సౌకర్యం కల్పించాలి

## జర్నలిస్టు సంఘాలతో త్వరలో సమావేశం - ఐ అండ్ పిఆర్ కమీషనర్ ప్రియాంక

**- తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జర్నలిస్టు సంఘాల జేఏసీ)కి స్పష్టం**



అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, అందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని ముందుకు వెళ్ళాలని నిర్ణయించినట్లు సమాచార కమిషనర్ ప్రియాంక స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెండు అక్రెడిటేషన్ కార్డుల వ్యవహారంలో జర్నలిస్టుల మధ్య ఎన్నో అనుమానాలను, ఇతర సమస్యలను జేఏసీ నేతలు కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమీషనర్ ను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్లు కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, మామిడి సోమయ్య, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, గౌటి రామకృష్ణ, రాణా ప్రతాప్, కీర్తి సంతోష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## మునిసి'పోల్స్' లోనూ
# కాంగ్రెస్ పాచిక పారుతుందా.?



**గ్రేటర్ లో ప్రజలు కాంగ్రెస్ లో పట్టం కడతారా.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. కనివిని ఎరుగని స్థాయిలో స్థానాలను సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించింది. వాస్తవానికి గులాబీ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అనుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకున్నప్పటికీ గులాబీ పార్టీ చెప్పుకునే స్థాయిలో మాత్రమే స్థానాలను సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ పంచాయతీ ఎన్నికల్లో కాస్త బెటర్ పెర్ఫార్మన్స్ కనపరిచింది.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహం నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం పురపాలక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 117 మున్సిపాలిటీలు, ఆరు కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి ఐదున మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పదవ తేదీన వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,996 వార్డుల ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి చేరుకుంది. అంతేకాదు మంగళవారం మున్సిపాలిటీల వారిగా పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా ప్రకటించింది. జనవరి 1న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించి, ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తుంది. 2019 మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికల నిర్వహించబోతున్నారు. 2025

2లో..

## ఏపీ నల్లమలసాగర్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**- రేవంత్ సర్కార్ పట్టించుకోవడం లేదని హరీష్ రావు ఆరోపణ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఏపీ ప్రభుత్వం గతంలో ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టును ప్రస్తుతం నల్లమల సాగర్ కిందకు మార్చిందని, ఇది కేవలం పేరు మార్పు మాత్రమే తప్ప లక్ష్యం మాత్రం తెలంగాణ నీటిని దొంగిలించడమేనని హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో

2లో..

## విజయవాడ- హైదరాబాద్ హైవేపై
# పండగ ట్రాఫిక్ భయం

**- టోల్ ఫ్రీ ట్రావెల్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ సిఫారసు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనదారులకు ఊరట కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక ప్రతిపాదనను కేంద్రం ముందుంచింది. పండుగ సమయంలో టోల్ ప్లాజాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా టోల్ ఫ్రీ ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర రోడ్లు,

2లో..

## బెంగాల్లో తీవ్రవాదులుంటే
# పహల్గాంలో దాడి.?


**- అమిత్ షాకు మమత కౌంటర్**



**కోల్కతా (ప్రశ్న న్యూస్)** వచ్చే ఏడాది జరిగే పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేడి క్రమంగా రాజుకుంటోంది. పశ్చిమబెంగాల్ లో మమత సర్కార్ పై విమర్శలు గుప్పించే క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ నుంచి తీవ్రవాదుల్ని తరిమేస్తాంటూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అయితే వీటిపై గంటల వ్యవధిలోనే సీఎం మమతా బెనర్జీ

2లో..

# ఏపీలో అమల్లోకి కొత్త జిల్లాలు



**- జనాభా పరంగా పెద్ద, చిన్న జిల్లాలు ఇవే**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభించగా మంగళవారం రోజున కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసింది. మార్కాపురం జిల్లా కేంద్రంగా మార్కాపురం జిల్లా, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తూ మంగళవారం రోజున ఉత్తర్వులు విడుదల అయ్యాయి. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా గతంలో రాయచోటి ఉండగా ప్రస్తుతం జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తూ తుది నోటిఫికేషన్ విడుదల అయ్యింది. అలాగే 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో పాటుగా మండలాల సరిహద్దులు కూడా మార్పు చేస్తూ ప్రభుత్వం నుంచి తుది నోటిఫికేషన్ జారీ అయింది. నేటి నుంచి (డిసెంబర్ 31) కొత్త జిల్లాలు అమల్లోకి రానున్నాయి. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల సంఖ్య 26 నుంచి 28కి పెరగనుంది.

**ఏపీలో పెద్ద, చిన్న జిల్లాలు ఇవే..**

మరోవైపు కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత ఏపీలో ఎక్కువ మండలాలు కలిగిన జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లా నిలవనుంది. కడప జిల్లాలో ఇప్పటి వరకూ 36 మండలాలు ఉన్నాయి. అయితే కొత్తగా అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం కింద ఉన్న మండలాలను ప్రభుత్వం కడపలో చేర్చింది. దీంతో కడప జిల్లాలో మండలాల సంఖ్య 40కి చేరింది. ఇక జనాభా విషయానికి వస్తే ఏపీలో అత్యధిక జనాభా ఉన్న జిల్లాగా తిరుపతి నిలవనుంది. అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలపటంతో తిరుపతి జిల్లా జనాభా 29.47 లక్షలకు చేరింది. దీంతో రాష్ట్రంలో అత్యధిక జనాభా కల్గిన జిల్లాగా తిరుపతి గుర్తింపు దక్కించుకుంది. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గాన్ని విభజించి

2లో..

## హైదరాబాద్‌లో ప్లాస్టిక్‌ను
# పూర్తిగా నిషేధించాలి

**- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహా నగరంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని కొనసాగించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్-అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాలో ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని తెలిపారు. కోర్-అర్బన్ రీజియన్‌ను మొత్తంగా ప్రక్షాళన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే ఐదేళ్లకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని హైదరాబాద్ నగర జోనల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిని విస్తరించి, వివిధ జోన్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో కొత్తగా నియమితులైన జోనల్ కమిషనర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లకు నగర అభివృద్ధిపై ప్రభుత్వ లక్ష్యాలను వివరించడంతో పాటు, పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగర

2లో..

## ప్రయాణికుడిపై దాడి కేసు..

# ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ అరెస్ట్

న్యూఢిల్లీ : ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్-1 వద్ద ఒక ప్రయాణికుడిపై భౌతిక దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడికి పాల్పడిన ఆరోపణలపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ వీరేందర్ సెజ్వాల్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబర్ 19న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు అంకిత్ దేవాన్ తన రక్తంతో కూడిన ముఖం ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బాధితుడి ముక్కు ఎముక విరిగినట్లు వైద్య పరీక్షల్లో తేలడంతో పోలీసులు సీరియస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సెక్యూరిటీ చెక్ వద్ద క్యూ లైన్ పాటించే విషయంలో తలెత్తిన చిన్న వివాదం ఈ దాడికి దారితీసింది. తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న అంకిత్, సిబ్బంది క్యూ లైన్ దాటి వెళ్తుండటాన్ని ప్రశ్నించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న పైలట్ సెజ్వాల్ (అప్పుడు ఆయన డ్యూటీలో లేరు) ఆగ్రహంతో ఊగిపోయి అంకిత్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యం పైలట్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించి, అంతర్గత విచారణకు ఆదేశించింది. ప్రస్తుతం పోలీసులు సీసీటీవీ దృశ్యాలను ఆధారంగా చేసుకుని తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు

# ఘనంగా ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్ లో 44 వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి, స్థానిక అన్నారం సర్పంచ్ మహేందర్ గౌడ్ హాజరయ్యారు. మొదటగా దిప ప్రజ్వలన చేసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఒలంపిక్ జ్యోతి వెలిగించి, జిల్లాల వారీగా మార్చ్ ఫాస్ట్ నిర్వహించి, రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులకు స్వాగతం పలికారు.

## ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు పునీతులయ్యారు

పాలకుర్తి, హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతారామ స్వామి దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేకువజాము నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సునీత, అర్చకులు విష్ణు శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ, అభిలాష్ శర్మ, సత్యనారాయణ, ఆలయ సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా పునీతులయ్యారు.

## మహాదేవపూర్‌లో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నర్సంపేట, ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం అనుబంధ ఆలయమైన కోదండ రామాలయం, మహాదేవపూర్‌లోని మందరగిరి వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. అర్చకులు శ్రీమన్నారాయణ మూలవిరాట్‌కు పంచామృత ఫల, పుష్ప అభిషేకంతో పాటు విశేష పూజలు చేశారు. ఉత్తరద్వార పూజ, తిరుప్పావై పాశుర పారాయణం నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాళేశ్వరంలో భక్తుల కోలాహలం నెలకొంది.

## పులి సంచారం.. పల్లెల్లో అలజడి!

భూపాలపల్లి, పెద్దపులి సంచారంతో అటవీ సమీప పల్లెల్లో అలజడి నెలకొంది. దట్టమైన అడవులు లేకున్నా.. పంటపొలాల్లో పులి కనిపించడంతో.. రైతులు, స్థానికులు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. మూడు రోజుల క్రితం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడల్‌పేట్ శివారు గాంధీనగర్‌లోని బొట్ల రాజపోచయ్య రైతుకు చెందిన ఎద్దును తన పొలం వద్ద పులి చంపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ సూచిస్తోంది.

## వాటర్ షెడ్ పథకం కింద

# వ్యవసాయ పరికరాల పంపిణీ

ఆందోల్, తెలంగాణ ప్రభుత్వం వాటర్ షెడ్ పథకం ద్వారా మంజూరు అయిన వ్యవసాయ పరికరాలను ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం బొద్మాట్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప, ఉపాధ్యక్షుడు బాలయ్య, వాటర్ షెడ్ అధికారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బీరప్ప, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. సబ్సిడీ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప సూచించారు.

## పొలం పనుల్లో కుప్పకూలి వ్యక్తి మృతి

సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన జోగు (గుండెల) ప్రభాకర్ అనే రైతు పొలం పనులు చేస్తుండగా అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి కుప్పకూలిపోయాడు. దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఏటీఎం చోరీ యత్నం విఫలం, దుండగులు పరార్

పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు శ్రీరామ్ నగర్ కాలనీ సమీపంలోని ఎస్బీఐ ఏటీఎంలో దుండగులు చోరీకి విఫలయత్నం చేశారు. ఏటీఎం యంత్రం కింది భాగంలో తలుపు తీసి కేబుల్స్ తగలబెట్టి నగదు దోచుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పటాన్ చెరు పోలీస్ బ్లూ కోట్ సిబ్బంది రావడంతో దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓడిన సర్పంచ్ అభ్యర్థి చేతుల మీదుగా గెలిచిన వారికి సన్మానం

నారాయణఖేడ్, దుబ్బాక మండలం హబ్సీపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి కొక్కడగల్ల రాజేశ్వరి స్వామి, గెలిచిన సర్పంచ్ బాలెంల శ్రీలత రామచంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ బోల్గం ప్రవీణ్ గౌడ్, మరియు వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని స్వామి అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సర్పంచ్ గా ఓడినా, గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జోగు అనిల్, మీరుదొడ్డి స్వామి, కొక్కడగల్ల రాజు, కొక్కకడగల్ల గణేష్, నర్సగల్ల సతీష్ పాల్గొన్నారు.

## కోదాడలో బాంబు స్క్వాడ్ తనిఖీలు



**కోదాడ,** కోదాడ పట్టణంలో పోలీసులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. బాంబు స్క్వాడ్ సహాయంతో బస్టాండ్లు, షాపింగ్ మాల్స్, ఆలయాలు వంటి రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు

## నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడికి సన్మానం



మంచిర్యాల, కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామంలో ఇటీవల ఎన్నికైన నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లసెట్టి శేఖర్ ను మండల కేంద్రంలోని జనతా కార్యాలయానికి వచ్చినప్పుడు, రైతు నేత రాజేందర్ హపావత్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు.

## గుర్తుతెలియని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలింపు

బెల్లంపల్లి, కాగజనగర్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని మున్సిపల్ నాలిలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని మార్వాడి యువ మంచ్ అధ్యక్షుడు అరుణ్ లోయ అంబులెన్స్ ఏర్పాటు చేసి సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మానవతా కార్యక్రమంలో పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సహకరించారు. సమయానికి స్పందించిన యువత చర్యలను స్థానికులు ప్రశంసించారు.

## కాగజ్‌నగర్‌లో ఉచిత కంటి శిబిరానికి

# విశేష స్పందన

చెన్నూరు, కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 25 మంది హాజరుకాగా, వారిలో 8 మందికి శస్త్రచికిత్స అవసరమని తేలింది. డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని, ఈ శిబిరం ప్రతి కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆప్టమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్‌చార్జి గోపి పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపాలిటీ

# కార్మికుల సమ్మెకు ఆర్ఎస్పీ మద్దతు

సిర్పూర్, డిసెంబర్ కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు 9వ రోజు సమ్మెకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు. బడ్జెట్ లేదని అధికారులు జీతాలు చెల్లించలేమని చెబుతుండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర మున్సిపాలిటీల్లో సమస్య లేకపోయినా కాగజ్‌నగర్‌లో మాత్రమే జీతాల సమస్య ఎందుకుందని ప్రశ్నించారు. కార్మికుల జీతాలు, పీఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## బారేగుడా గ్రామ పంచాయతీ

# తొలి గ్రామ సభ నిర్వహణ

ఆసిఫాబాద్, డిసెంబర్ : కాగజ్‌నగర్ మండలం బారేగుడా గ్రామ పంచాయతీ తొలి గ్రామ సభ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పలు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు. ఉపసర్పంచ్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి విలాస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామాభివృద్ధి దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



జగిత్యాల, డిసెంబర్ జగిత్యాల కలెక్టరేట్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్

# నూతన సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు

కోరుట్ల, డిసెంబర్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను, నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు మునిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు

# కల్వకుంట్ల శుభాకాంక్షలు

ధర్మపురి, డిసెంబర్ మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావును మల్లాపూర్ మండలం సాతరం గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ జగన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి పనిచేద్దామని తెలిపారు.

## ఎంపీ అర్వింద్ నిధులతో మెట్ పల్లిలో సీసీ రోడ్డు పూర్తి

పెద్దపల్లి, డిసెంబర్ మెట్ పల్లి 18వ వార్డు చైతన్యనగర్‌లో ఎంపీ అర్వింద్ ధర్మపురి నిధులతో 4.99 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. ఈ రోడ్డు వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయాయి. వార్డు ప్రజలు ఎంపీ అర్వింద్‌కు, కౌన్సిలర్ మీనా సుఖేందర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు

# చట్టబద్ధంగానే జరుపుకోవాలి: సీపీ

రామగుండం, డిసెంబర్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కీలక సూచనలు చేశారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని, డీజేలు, బాణాసంచా నిషేధమని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతియుతంగా, కుటుంబ సమేతంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.

# మంథనిలో ముక్కోటి ఏకాదశి

## వైకుంఠ ద్వార దర్శనానికి భక్తజన సందోహం

మంథని, డిసెంబర్ పెద్దపల్లి జిల్లా మంథనిలోని శ్రీ లక్ష్మీ నారాయణ దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మూల సరోజన, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, గురు స్వామి మల్కారామారావుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. రావికంటి మనోహర్ భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఓడ్నాల ప్రవళిక, స్థానిక మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం




భద్రాచలం, డిసెంబర్ భద్రాచలం రామయ్య సన్నిధిలో జరిగిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం విజయవంతంగా పూర్తయ్యాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేశామని, సహకరించిన జిల్లా యంత్రాంగానికి, భక్తులకు, పాత్రికేయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ సర్పంచ్ బహిష్కరణ

పినపాక, డిసెంబర్ పంచాయితీ ఎన్నికల్లో పార్టీ నిబంధనలను ఉల్లంఘించి, బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలిపినట్లు నిర్ధారణ కావడంతో పినపాక మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు మండల అధ్యక్షుడు రామనాథం ప్రకటించారు. బయ్యారం క్రాస్ రోడ్ వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినందుకే ఈ చర్య తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘటన పార్టీలో క్రమశిక్షణ చర్యలకు ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

## కేఎంసీ కమిషనర్ కు బీఆర్ఎస్ కార్పొరేటర్ల వినతి

కొత్తగూడెం, డిసెంబర్ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఆస్తి, యూఏసీ, సెల్లార్, స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ పేరుతో ప్రజలపై అక్రమంగా పన్నులు విధిస్తూ ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యను కలిసి వినతిపత్రం అందజేసిన వారు, కేవలం పార్కింగ్ కోసం ఉపయోగించే సెల్లార్, స్టిల్ట్ ఫ్లోర్లపై ఆస్తి పన్ను విధించడం అన్యాయమని పేర్కొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వాలు

అశ్వారావుపేట, డిసెంబర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తీవ్రంగా ఖండించారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో జరిగిన సీపీఎం పాలేరు డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ, రాబోవు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# ఈ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

ఇల్లందు, డిసెంబర్ చాలా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే సామాన్యులు భయపడే పరిస్థితి. దస్త్రం కదలాలన్నా.. పట్టా దక్కాలన్నా.. సంక్షేమ పథకం అందాలన్నా.. 'చేయి తడపాల్సిందే'. ఈ అవినీతిని ధైర్యంగా ప్రతిఘటించాలనే మార్పు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఏడాది వ్యవధిలో బాధితులు ఏకంగా 44మంది లంచగొండి ఉద్యోగులను అవినీతి నిరోధక శాఖకు పట్టించడం గమనార్హం. ఉభయ జిల్లాల నుంచి మునుపెన్నడూ ఇంత పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందలేదని సాక్షాత్తూ అనిశా అధికారులే పేర్కొనడం విశేషం.

## జాతీయ జిమ్నాస్టిక్స్ పోటీలకు

# నిహాన పటేల్ ఎంపిక



జనగామ, డిసెంబర్ ఇనుగుర్తి మండలానికి చెందిన కవిత సతీష్ బెల్లం కూతురు, బెల్లం నిహాన పటేల్ (వేధ గాయత్రి) అండర్-11 విభాగంలో జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలు జనవరి 16 నుండి 19 వరకు పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో జరగనున్నాయి. ప్రస్తుతం హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని క్రీడా హాస్టల్‌లో కోచ్‌లు నరేందర్, దేవికల పర్యవేక్షణలో ఆమె శిక్షణ పొందుతోంది. ఈ ఎంపికతో ఇనుగుర్తి మండలానికి క్రీడారంగంలో గౌరవం లభించింది.

# అధికారులు, ప్రజల సమిష్టి కృషితో నేరాల నివారణ

- డ్రగ్స్ పై ఇక యుద్ధం చేస్తాం - రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగాం

డ్రంకన్ డ్రైవ్ తనిఖీలతో సత్ఫలితాలు

వార్షిక క్రైమ్ రిపోర్ట్ వెల్లడించిన సీపీ సాయి చైతన్య




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) పోలీస్ సిబ్బంది అంకితభావం, ప్రభుత్వ విభాగాల సమన్వయం, ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో లి2025 వార్షిక క్రైమ్ రిపోర్ట్లి ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.గతేడాదితో పోలిస్తే ఓవరాల్ గా క్రైమ్ రేటు తగ్గినట్టు తెలిపారు. గతేడాది మొత్తం 8983 వివిధ నేరాలు నమోదు కాగా, 2025లో 8624 కేసులకు తగ్గినట్టు తెలిపారు. పిల్లలపై జరిగే నేరాల సంఖ్య 120 నుంచి 168కి పెరిగినట్టు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చినట్టు సీపీ తెలిపారు. బ్లాక్ స్పోర్ట్స్ గుర్తించి ఆయా చోట్ల రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గినట్టు తెలిపారు. గతేడాది మొత్తం 857 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా 353 మంది మృతిచెందగా, 782 మంది గాయపడ్డారని, 2025వ సంవత్సరంలో 780 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా 276 మంది మృతిచెందినట్టు తెలిపారు. ప్రమాదాలను తగ్గించడంతో పాటు మృతుల సంఖ్యను తగ్గించగలిగినట్టు తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ పై ఉక్కుపాదం డ్రంకెన్ డ్రైవ్ నిరంతరం చేపట్టిన తనిఖీలతో మంచి ఫలితాలు వస్తున్నట్టు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో సైతం ఈతనిఖీలు దోహదం చేస్తున్నట్టు తెలిపారు. గతేడాది మొత్తం 8410 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు ,ఈసారి విస్తృత తనిఖీలతో ఆ సంఖ్య 17,627 కు చేరిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో వారితో పాటు ఎదుటి వారికి కూడా ప్రమాదకరమని కావున ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. డ్రగ్స్ పై యుద్ధం రానున్న సంవత్సరంలో కొన్ని లక్ష్యాలతో ముందుకు వెళ్తున్నట్టు సీపీ తెలిపారు. ప్రధానంగా డ్రగ్స్పై యుద్ధం చేయనున్నామని తెలిపారు. ఇది వరకే కళాశాలల్లో, గ్రామాల్లో పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇది మరింత విస్తరించనున్నట్టు తెలిపారు.నిజామాబాద్ జిల్లాకు ప్రధానంగా జాతీయ రహదారులను ఆనుకొని ఉండటంతో అంతరరాష్ట్ర దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారని, వీటిని నివారించడ కోసం డైనమిక్గా పెట్రోలింగ్ చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. మద్యం తాగి రోడ్లమీద వాహనాలు నడిపిస్తే రూ.10 వేలకు మించిన ఫైన్తో పాటు జైలు శిక్ష సైతం పడనున్నట్టు హెచ్చరించారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి , నిజామాబాదు ఏసిపి రాజా వెంకటరెడ్డి ,బోధన్ ఎసిపి శ్రీనివాస్ , ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సైబర్ క్రైమ్ ఏసిపి వై. వెంకటేశ్వర్ రావ్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీశైలం మరియు సిఐలు ఎస్సైలు సిసిఆర్బి సీఐ వీరయ్య , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైకుంఠ ద్వార దర్శనానికి కిక్కిరిసిన మేడ్చల్ జయదర్శిని వెంకటేశ్వర స్వామి ఆలయం

గోవిందా గోవిందా అంటూ నామస్మరణతో పోటెత్తిన జనం

జనాలని అప్రమతంగా దర్శనానికి పంపిస్తున్న పోలీస్ సిబ్బంది.

ట్రాఫిక్ నీ ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది

వెంకటేశ్వరా ఆలయానికి తరలి వొస్తున్న భక్తులు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ పట్టణంలోని జయదర్శిని వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచే



ఆలయ పరిసర ప్రాంతాలు భక్తజనంతో నిండిపోయాయి. స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం కోసం వందలాది మంది భక్తులు దీర్ఘ క్యూలలో నిలబడి భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయాన్ని పుష్పాల అలంకరణలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకార సేవలు నిర్వహించగా, భక్తులు "గోవిందా.. గోవిందా.." నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ, స్వచ్ఛంద సేవకులు, పోలీసు శాఖ సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూల నిర్వహణ, త్రాగునీరు, ప్రసాద పంపిణీ వంటి సౌకర్యాలు కల్పించడంతో భక్తులు ప్రశంసలు వ్యక్తం చేశారు.వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి దర్శనం చేస్తే మోక్షప్రాప్తి కలుగుతుందనే నమ్మకంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ పర్వదినం సందర్భంగా మేడ్చల్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

# జర్నలిస్టు సంఘాలతో త్వరలో సమావేశం

# ఐ అండ్ పిఆర్ కమీషనర్ ప్రియాంక

- తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ
- కమిటీ (జర్నలిస్టు సంఘాల జేఏసీ)కి స్పష్టం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, అందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని ముందుకు వెళ్ళాలని నిర్ణయించినట్లు సమాచార కమిషనర్ ప్రియాంక స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెండు అక్రెడిటేషన్ కార్డుల వ్యవహారంలో జర్నలిస్టుల మధ్య ఎన్నో అనుమానాలను, ఇతర సమస్యలను జేఏసీ నేతలు కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కమీషనర్ ను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్లు కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, మామిడి సోమయ్య, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్,

# నిజామాబాద్ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో నీటి సమస్యకు
- శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక వాటర్ ట్యాంకుల పనులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని కేకే గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూనిజామాబాద్ పట్టణంలో వేగంగా పెరుగుతున్న జనాభా, పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకుని తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ముందుచూపుతో నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంతగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు."ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. నీరు ప్రజల ప్రాథమిక హక్కు. వేసవి కాలంలో ఒక్క ఇంట్లోనూ నీటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో ఈ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని షబ్బీర్ అలీ అన్నారు. ఈ పనులు పూర్తయితే పట్టణంలోని పలు ప్రాంతాల్లో సంవత్సరాలుగా ఉన్న నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ఆటోనగర్ ప్రాంతంలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో 16 లక్షల లీటర్ల సామర్థ్యం గల భారీ వాటర్ ట్యాంకును నిర్మించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆటోనగర్తో పాటు పరిసర కాలనీలకు నిరంతర నీటి సరఫరా సాధ్యమవుతుందని అధికారులు వివరించారు.అలాగే సైలని నగర్లో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో 9 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ట్యాంక్ వల్ల ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు.ఇదే విధంగా మదీనా ఈద్గా సమీపంలో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో 9 లక్షల లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ ట్యాంక్ ద్వారా మదీనా ఈద్గా పరిసర కాలనీల ప్రజలకు నిరంతర, సమృద్ధి నీటి సరఫరా అందనుందని తెలిపారు.నిజామాబాద్ పట్టణ అభివృద్ధి నా బాధ్యత. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని వాటికి



పరిష్కారం చూపడమే మా విధానం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ తరపున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.
- ఆనందంగా వేడుకలు జరుపుకోండి
- కానీ చట్టానికి లోబడి మాత్రమే

డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బైండ్ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని పలు సూచనలు చేస్తూ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటన విడుదల చేశారు.డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించబడుతుంది.?? ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలి. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి ఉండదని, అలాగే వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడింది. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.?? మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వము అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలి. డిసెంబర్ 31 రాత్రి 10.00 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బైండ్ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.?? ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.?? ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.?? వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# పక్కా ప్రణాళిక ప్రకారంవైకుంఠ ఏకాదశి దర్శనాలు

## - టైమ్ స్లాట్ ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలి - అనిల్ కుమార్ సింఘాల్, టీటీడీ ఈవో

**తిరుమల** వైకుంఠ ఏకాదశి దర్శనాలు పక్కా ప్రణాళిక ప్రకారం సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 60 వేల మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించాం . భక్తులకు ఇబ్బంది కలగకుండా కేవలం 2-3 కంపార్ట్మెంట్లలో మాత్రమే వేచి ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు.

రాత్రి 12:05 గంటలకు అర్చకులు, జీయర్ స్వాముల సమక్షంలో సంప్రదాయబద్ధంగా వైకుంఠ ద్వారాలు తెరిచారు. నిత్య కైంకర్యాలు ఆగమోక్తంగా పూర్తి చేసి, వేకువజాము 1:25 వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభించాం. మూడు గంటల సమయం మాత్రమే నేరుగా వచ్చిన వీవీఐపీలకు దర్శన టికెట్లు కేటాయించామని అన్నారు. రాబోయే మూడు రోజుల కోసం ఆన్లైన్ లక్కీ డిప్ ద్వారా సుమారు 1.89 లక్షల టోకెన్లు జారీ చేయబడ్డాయి. ఉదయం 4:30 గంటల నుండి టోకెన్లు ఉన్న భక్తులకు వారి కేటాయించిన స్లాట్ల ప్రకారం సర్వ దర్శనం ప్రారంభించాం.

టోకెన్లు లేని భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు సోషల్ మీడియా, రేడియో మరియు అనౌన్స్మెంట్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాం. టోకెన్స్ లేని భక్తులు 2 తేదీ నుంచి 8 వ తేదీ వరకు తిరుమలకు వచ్చి శ్రీవారి దర్శించుకోవాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా దర్శనానికి పట్టే సమయం, రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు అప్డేట్స్ ఇస్తున్నాం. సుమారు 3,500 మంది పోలీస్ మరియు విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసామని అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నప్రసాదం, ఇతర మౌలిక సదుపాయాల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తులు తమకు కేటాయించిన టైమ్ స్లాట్ ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని సూచించారు.

## యువత విద్య, ఉపాధి, నైపుణ్యాలపై దృష్టి సారించాలి

**- గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకం**

**- జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సరం - 2026 శుభాకాంక్షలు**

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నేత : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అనుముల భాస్కర్ నూతన ఆంగ్ల సంవత్సరం-2026 సందర్భంగా యువతకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరం యువత జీవితాల్లో కొత్త లక్ష్యాలు, కొత్త ఆశయాలతో ముందుకు సాగే అవకాశాన్ని ఇస్తుందని అన్నారు. యువత విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి స్వయంకృషితో ఎదగాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేయాలని అన్నారు. 2026 సంవత్సరం ప్రతి యువకుడి జీవితంలో విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బోయినిపల్లి పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాలు

**- సీజనల్ వ్యాధులపై అవగాహన**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్‌లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. శీతాకాలంలో వచ్చే నిమోనియా,అస్తమా, అలెర్జీలు,సీజనల్ వ్యాధులు, రక్తహీనత వంటి సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు నోటి పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్‌పై విద్యార్థులకు వివరించారు. అలాగే బాలికల వసతి గృహాలను సందర్శించిన వైద్య బృందం, పిల్లలకు ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన పోషకాహారం, వేడివేడి ఆహారం అందించాలని, ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కార్తీక్‌తో పాటు సూపర్వైజర్లు హేమలత, టి. హేమలత, ఎస్.ఓ. లింగవ్వ, హెల్త్ అసిస్టెంట్ బిల్లా అశోక్, సబ్ సెంటర్ ఆరోగ్య కార్యకర్తలు ఉషాదేవి, ఏఎన్ఎం తిరుమల, స్కూల్ ఆరోగ్య కార్యకర్త ప్రసన్న, ఆశ కార్యకర్త లత, పాఠశాల ప్రిన్సిపల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీగా ట్రైనింగ్ తీసుకోండి.. జాబ్ చేసుకోండి

**ఎల్.జి. కంపెనీ సెంట్రల్ మేనేజర్ సంగ్రం కిశోర్**



కాప్రా (ప్రశ్న న్యూస్) యువతకు ఫ్రీగా ట్రైనింగ్ తోపాటు జాబ్ కూడా ఇస్తామని ఎల్.జి. కంపెనీ సెంట్రల్ మేనేజర్ సంగ్రం కిశోర్ అన్నారు. మంగళవారం కమలా నగర్ లో ఉన్న ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన పత్రికా సమావేశం నిర్వహించారు. ఉద్యోగాలు లేని యువతీ యువకులకు ఎల్. జి కంపెనీవారు సువర్ణావకాశం కల్పించిందన్నారు. 10వ తరగతి పూర్తి చేసుకున్నా అంతకన్నా ఎక్కువ చదివిన వారు అయినా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు దాటి 28 వయసుగల వారికి 3 నెలల ట్రైనింగ్ ఉంటుందని, మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా కల్పించామని, %బా+ ఘ్రాజు ౹వవఎష్ట్రఅఱఓఝశ్రీ% సైట్ లో అప్లికేషన్ చేసుకోవాలన్నారు. కోర్స్ పూర్తయిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికేట్, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు, అని వర్గాల వారు ఉపయోగించుకోవాలన్నారు. వివరాలకోసం 9908625756, 8074368668 , 8130438200 నెంబర్లపై సంప్రదించాలని, రెండు తెలుగు రాష్ట్రాల యువకులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెటింగ్ మేనేజర్ డి. రాఘవేంద్ర నాయక్ అన్నారు.

## అనుపురం జెడ్పీ పాఠశాలలో హౌస్-క్లబ్ సిస్టం నియామకాలు




వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హౌస్, క్లబ్ సిస్టం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో హెడ్ బాయ్‌గా దుద్దెడ తరుణ్, హెడ్ గర్ల్‌గా రంగు రక్షిత, స్పోర్ట్స్ కెప్టెన్‌గా గంధం జగన్, క్లాస్ మానిటర్‌గా పులి రాంచరణ్‌తో పాటు వివిధ హౌస్‌లు, క్లబ్బుల కెప్టెన్-వైస్ కెప్టెన్లను 9, 10వ తరగతి విద్యార్థులను నియమించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జి. విట్టల్ అధ్యక్షత వహించారు. భారతీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హౌస్ సిస్టం ద్వారా నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, క్రమశిక్షణ అలవడతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌస్ సిస్టం- క్లబ్బుల కో-ఆర్డినేటర్ మానువాడ శంకర్, ఉపాధ్యాయులు దేవేందర్, కామిని రవీందర్, లక్ష్మీనారాయణ, రెడ్ కెప్టెన్ దుద్దెడ అభిరామ్, బ్లూ కెప్టెన్ బొమ్మల కార్తీక్, గ్రీన్ కెప్టెన్ మమ్మద్ షహనాజ్, కనపర్తి శశినిత్య తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక అంశాలపై పట్టు.. ఉద్యోగానికి తొలి మెట్టు

**ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన గూగుల్ ఇంజనీర్ రోహిత్ కీర్తాంకర్**



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) సాంకేతిక ఇంటర్వ్యూలలో విజయం సాధించడానికి డేటా నిర్మాణాల పనితీరుపై అవగాహనతో పాటు మౌలిక అంశాలపై పట్టు తప్పనిసరని గూగుల్ ఏడీఎస్ సొల్యూషన్స్ ఇంజనీర్ కీర్తాంకర్ స్పష్టీకరించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'గూగుల్ స్పీకర్ సెషన్: జాబితా, మ్యాప్, %బా%(1) మ్యాజిక్' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. గీతంలోని గూగుల్ డెవలపర్ గ్రూప్ ఆన్ క్యాంపస్ (జీడీజీసీ) నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోహిత్ పనితీరు ఆధారిత ఇంజనీరింగ్, డేటా నిర్మాణాలపై లోతైన అవగాహన కల్పించారు. సమయం, స్థల సంక్లిష్టత, సేకరణల ప్రాముఖ్యత, సరైన పనితీరును సాధించడానికి జాబితాలు, మ్యాపులు, సెట్ల ప్రభావవంతమైన ఉపయోగంపై రోహిత్ ప్రధానంగా దృష్టి సారించారు. బిగ్-ఓ సంజ్ఞామనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, స్కేలబుల్ అప్లికేషన్లను నిర్మించడానికి మౌలిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఆచరణాత్మక ఇంటర్వ్యూ వ్యూహాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రాథమిక పరిష్కారాలతో ప్రారంభించి, క్రమంగా వాటిని మెరుగుపరచాలని, తమ ఆలోచనా ప్రక్రియను స్పష్టంగా తెలియజేయాలని ప్రోత్సహించారు. ఇంటర్వ్యూ కోసం సన్నద్ధత, ప్లాట్ ఫామ్ ఆధారిత అభ్యాసం, వైఫల్యాల నుంచి నేర్చుకోవడంపై విద్యార్థులకు రోహిత్ మార్గదర్శనం చేశారు. జీడీజీసీ అధ్యక్షురాలు ఆశ్వికా ఖురానా, అతిథిని పరిచయం చేసి, ఇతర బృంద సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## డిప్యూటీ కమిషనర్ ను కలిసిన సిపిఎం నాయకులు

**అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని వినతి**



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) మున్సిపాలిటీలోనీ వివిధ కాలనీలలో అనుమతులు లేకుండా అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణా దారులపై చర్యలు తీసుకోవాలని, మునిసిపాలిటీలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం నాయకులు నాయిని నరసింహారెడ్డి అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఈరోజు నూతనంగా వచ్చిన అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో శానిటేషన్,రోడ్లు, డ్రైనేజ్,పార్కుల అభివృద్ధి ఇలా అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీలో అనేక కబ్జాలు జరుగుతున్నాయని నాళాలు,రోడ్లు,పార్కులు,చెరువులు,కుంటలు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. అనుమతులు లేకుండా అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఆదాయాలకు గండి కొడుతూ రెసిడెన్షియల్ అనుమతులు పొంది,కమర్షియల్ కాంప్లెక్సు కడుతున్నారని,హాస్పిటల్స్,స్కూల్స్ ఇతర వ్యాపార సంస్థలకు ఇస్తున్నారని అన్నారు. దీంతో మున్సిపాలిటీకి రావలసిన ఆదాయం రావడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాయిని లలిత, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత నాయకుడు శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. భీంగల్, ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ మంగళవారం వేర్వేరుగా సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కమిషనర్లు, ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉన్నందున, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్షా సమావేశాలలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శైలజ, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గంగాధర్, భీంగల్ తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్) రామచంద్రాపురం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చెందింది ల్యాబ్ ఉద్యోగి అయిన నికిత 27 సంవత్సరాలు విధులకు హాజరయ్యేందుకు మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో టి ఎస్ 12ఇ వై 4953 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రామచంద్రపురం జాతీయ రహదారి ఇక్రిసాట్ సమీపంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఎదురుగా శ్రీ చైతన్య స్కూల్ బస్ టి ఎస్ 08జే7961 ఢీకొనడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై రామచంద్రపురం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

## పాఠ్యపుస్తకాలతో పాటు ప్రాయోగిక జ్ఞానం అవసరం

**- జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లీడర్ ప్రభు దాన్యం**



పటాన్‌చెరు( ప్రశ్న న్యూస్) న్యాయ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా కోర్టులలో జరిగే ప్రక్రియలపై ప్రత్యక్ష అవగాహన పెంచుకోవాలని జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లీడర్ ప్రభు దాన్యం సూచించారు. మంగళవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని విశ్వభారతి లా కళాశాల ఫైనల్ ఇయర్ హానర్స్ విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కోర్టును సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ కేసుల విచారణను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఫ్యామిలీ కోర్టు, ఫాస్ట్ ట్రాక్ కోర్టు, ఎక్సైజ్ కోర్టుల్లో న్యాయమూర్తులు కేసులను విచారించే విధానం, అడ్వకేట్లు వాదనలు వినిపించే తీరు వంటి అంశాలను పరిశీలించారు. ఈ అనుభవం భవిష్యత్ న్యాయ వృత్తికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ ప్లీడర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, అధ్యాపకులు తేజ శ్రీ, రమ్య, తేజసప్తోజి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్రల్ గవర్నమెంట్ సెంట్రల్ స్టాండింగ్ కౌన్సిల్ కు సన్మానం




నిజామాబాద్(ప్రశ్న న్యూస్)నూతనంగా నియామకమైన సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులకు ఈరోజు బార్ అసోసియేషన్ మరియు స్టేట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు సాయి రెడ్డి మరియు జిపి సుదర్శన్ మాట్లాడుతూ ఒకేసారి నిజామాబాద్ బార్ నుండి ఆరుగురికి అవకాశం కల్పించడం చాలా సంతోషించదగ్గ విషయమని, భవిష్యత్తులో మంచి స్థానాలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నియామకమైన సభ్యులు సాయిరెడ్డి,బండారి. కృష్ణానంద్, ఆకుల సురేష్, మల్లెపూల జగన్మోహన్ గౌడ్, దయావర్ నాగేష్ పదేగేలవెంకటేష్ ను శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ కార్యదర్శి మాణిక్ రాజ్, నారాయణ దాస్, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, రమాదేవి,ప్రవీణ, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి జాతర ఏర్పాట్లపై సమన్వయానికి ప్రాధాన్యం

**- మహా శివరాత్రి జాతరపై అధికారులతో సమన్వయ సమావేశం**



వేములవాడ (ప్రశ్న న్యూస్) మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్‌పర్సన్, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో జరిగే మహా శివరాత్రి జాతర నేపథ్యంలో వేములవాడ భీమేశ్వర సదన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు. భక్తులకు భీమేశ్వర స్వామి ఆలయంలో వేగవంతమైన దర్శనం, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, బస్సు సౌకర్యాలు పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్ల మరమ్మత్తులు, హెల్ప్‌డెస్కులు, సైన్‌బోర్డులు, ఆహార నాణ్యత తనిఖీలు, వృద్ధులు- దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రతి శాఖ అధికారి పూర్తి యాక్షన్ ప్లాన్‌తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ మహేష్ బీ. గితే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి,వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ సర్పంచ్ ఆకుల వనిత - నాగరాజు దంపతులకు ఘన సన్మానం - శుభాకాంక్షలు



బోయినిపల్లి / కరీంనగర్ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మల్లాపూర్ గ్రామ సర్పంచ్ ఆకుల వనిత-నాగరాజు దంపతులను మంగళవారం కరీంనగర్లోని విద్యానగర్-శ్రీరాంనగర్ కాలనీ వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి వారు చేపడుతున్న సేవలను ప్రశంసిస్తూ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# మహేష్ బాబు క్యారెక్టర్‌పై వివాదస్పద ట్వీట్!



ప్రిన్స్ మహేష్ బాబు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రిన్స్ మహేష్ బాబు, ఆ తర్వాత తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు.అలాంటి ప్రిన్స్ మహేష్ బాబు ఇప్పుడు కుర్ర హీరోలకు పోటీని ఇస్తూ ఇరగదీస్తున్నారు. ముఖ్యంగా రాజమౌళి దర్శకత్వంలో వారణాసి సినిమా చేస్తున్నారు మహేష్ బాబు. ఈ సినిమాలో దాదాపు 5 పాత్రలో మహేష్ బాబు కనిపించబోతున్నారట. ఈ సినిమాలో మహేష్ బాబు హీరోగా చేస్తుండగా హీరోయిన్ అవతారంలో ప్రియాంక చోప్రా మెరువనున్నారు. అయితే ఈ నేపథ్యంలోనే ఈ మూవీ గురించి బాలీవుడ్ క్రిటిక్ ఉమైర్ సందు వివాదాస్పద పోస్ట్ పెట్టాడు. వారణాసి సినిమా సమయంలో ప్రియాంక చోప్రాకు అవమానం జరిగినట్లు పేర్కొన్నాడు. షూటింగ్ సమయంలో ప్రియాంక చోప్రా పట్ల అసభ్యకరంగా మహేష్ బాబు ప్రవర్తించినట్లు ట్వీట్ చేసి రచ్చ చేశాడు. టాలీవుడ్ ఇండస్ట్రీకి సంబంధించిన హీరోలను కించపరిచేలా వ్యవహరించాడు. ఈ వారణాసి సినిమా వల్ల ఇకపై సౌత్ ఇండియాలో ప్రియాంక చోప్రా ఒక్క సినిమా కూడా చేయబోదని వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడు ఈ ట్వీట్ వైరల్ గా మారింది. దీనిపై మహేష్ బాబు అభిమానులు ఫైర్ అవుతున్నారు. మహేష్ బాబు శ్రీరామచంద్రుడు లాంటివాడని కౌంటర్ ఇస్తున్నారు.



## పాన్ ఇండియా మూవీలో
# హెబ్బాకు బంపర్ ఆఫర్?

టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో కొంతమంది అతి తక్కువ కాలంలోనే పాపులర్ అయి, ముందుకు దూసుకు వెళ్తూ ఉంటారు. అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. అలాంటి హీరోయిన్లలో హెబ్బా పటేల్ ఒకరు. హీరోయిన్ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. తన కెరీర్లో అనేక రకాల డిఫరెంట్ కథాంశాలతో తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఓదెల అనే విభిన్న కాన్సెప్ట్ సినిమాతో కూడా ఇరగదీసింది. అయితే అలాంటి హెబ్బా పటేల్ కు తాజాగా ఓ బంపర్ ఆఫర్ తగిలినట్లు సోషల్ మీడియాలో ఓ న్యూస్ వైరల్ అవుతోంది. హీరో నాని చేస్తున్న ది ప్యారడైజ్ సినిమాలో హెబ్బా పటేల్ కు అవకాశం వచ్చిందట. ఈ మూవీలో ఐటెం సాంగ్ కోసం హీరోయిన్ వేటలో చిత్ర బృందం పడింది. మొదట తమన్నాను అనుకున్నారు. ఆ తర్వాత పూజా హెగ్డే పేరు పరిశీలనలోకి వచ్చింది. ఇప్పుడు ఈ పాన్ ఇండియా మూవీలో ఐటెం సాంగ్ చేసేందుకు హెబ్బా పటేల్ అను సంప్రదించేందుకు చిత్ర బృందం సిద్ధమైందట. హెబ్బా పటేల్ ఈ ఆఫర్ కు ఓకే చెబితే అధికారిక ప్రకటన రానుందట.

# చాలా కొత్తగా ఉంటుంది



యంగ్ హీరో శ్రీ నందు తన అప్ కమింగ్ మూవీ 'సైక్ సిద్ధార్థ'. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్‌తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. మ్యాడ్ మాక్స్-స్టైల్ మ్యాడ్‌నెస్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సైక్ సిద్ధార్థ లో హై ఎనర్జీ ఎంటర్టైన్మెంట్ వుండబోతుంది. ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. జనవరి 1న సైక్ సిద్ధార్థ గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. నిర్మాత డి. సురేష్ బాబు మాట్లాడుతూ.. ఈ సినిమాని డైరెక్టర్ వరుణ్ చాలా డిఫరెంట్ ప్రజెంట్ చేశాడు. టికెట్ రేట్స్ కూడా మేము దృష్టిలో పెట్టుకుంటున్నాము. ఈ సినిమా టికెట్ కేవలం 99 రూపాయలు మాత్రమే. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్" అన్నారు. అనంతరం హీరో శ్రీ నందు మాట్లాడుతూ... 2026 తెలుగు సినిమా సైక్ సిద్ధార్థ తో ప్రారంభం కాబోతుంది. చాలా ఆనందంగా ఉంది. ఈ ఏడాది నీ ఒక మంచి సక్సెస్ తోనే ముగించినందుకు చాలా ఆనందంగా ఉంది.

2025 నాకు చాలా మంచి ఇయర్ దండోరా హిట్ అయింది. అలాగే సురేష్ బాబు గారు మా సినిమాని తీసుకున్నారు. 2026 జనవరి 1న సినిమా వస్తుంది. ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డాం. అయితే అనుకోని పరిస్థితులలో సినిమా వాయిదా పడాల్సి వచ్చింది. అప్పుడు నిజంగానే భయపడ్డాను. అయితే ఏం జరిగినా మన మంచికే ధైర్యంగా ఉండాలి అని చెప్పిన మా నాన్న గారి మాట గుర్తొచ్చింది.

# ప్రభాస్ శారీ గిఫ్ట్
## ఇవ్వడంపై హీరోయిన్ కామెంట్స్!

ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ ది రాజా సాబ్. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్న సంగతి తెలిసిందే.ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన రిలీజ్ కానుంది. ఇలాంటి నేపథ్యంలోనే హీరోయిన్ రిద్ధి కుమార్ , సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో కట్టుకున్న చీరపై చర్చ మొదలైంది. ప్రభాస్ గిఫ్ట్ గా గుర్తించాలని ఆమె పేర్కొంది. తాను ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మొదటగా సెట్ కు వెళ్లినట్లు తెలిపారు. ఈ తరుణంలోనే గిఫ్ట్ గా కర్ణుడిపై ఒక పుస్తకం తీసుకువచ్చినట్లు వివరించింది.

ఆయన ఆ రోజు రాలేకపోవడంతో, కలవలేకపోయానని తెలిపింది. ఇక దీపావళి పార్టీకి తాను అటెండ్ కాలేకపోయానని వివరించింది. ఆ తర్వాత నేను పుట్టినరోజు గిఫ్ట్ ఇస్తే, ఆయన తనకు రిటర్న్ గిఫ్ట్ గా చీర ఇచ్చినట్లు క్లారిటీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా ప్రభాస్ నటించిన ది రాజా సాబ్ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్న నేపథ్యంలో మరో ట్రైలర్ కూడా విడుదల చేసింది చిత్ర బృందం.



## ఓటీటీలోకి రాబోతున్న
# క్రైమ్ థ్రిల్లర్ మూవీ?



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి లేటు వయసులోనూ వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నారు. హిట్ ఫ్లాప్ అని ఆలోచించకుండా వరుస చిత్రాల్లో నటిస్తూ.. కుర్ర హీరోలకు గట్టి పోటీనిస్తున్నారు. ఇటీవల మమ్ముట్టి నటించిన చిత్రం 'కలం కవల్'. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు జితిన్ జోస్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వినాయకన్, గిబిన్ గోపీనాథ్, గాయత్రి అరుణ్, రజిషా విజయన్, శ్రుతి రామచంద్రన్ సహాయక పాత్రల్లో నటించారు. ఇందులో మెగాస్టార్ మమ్ముట్టి సైకో పాత్రలో నటించడం గమనార్హం. డిసెంబర్ 5న థియేటర్స్‌లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. నెలరోజుల్లోనే డిజిటల్ స్ట్రీమింగ్‌కు రెడీ అయింది. తాజాగా, ప్రముఖ ఓటీటీ సంస్థ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా హక్కులను ప్రముఖ సంస్థ సోనీ లివ్ సొంతం చేసుకోగా.. స్ట్రీమింగ్ అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. కానీ తేదీని మాత్రం వెల్లడించలేదు. అయితే ఈ వీకెండ్‌లో అందుబాటులోకి రాబోతున్నట్లు తెలుస్తోంది. అంటే.. జనవరి 2న లేదా జనవరి 9న స్ట్రీమింగ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు టాక్. మలయాళంతో పాటుగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అందుబాటులోకి రాబోతున్నట్లు తెలుస్తోంది.

# రష్మిక-విజయ్ దేవరకొండ పెళ్లి డేట్ ఫిక్స్

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న గత కొద్ది కాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఎన్నో రోజులుగా వీరిద్దరు ప్రేమించుకుంటున్నారంటూ పలు వార్తలు వైరల్ అవుతున్నప్పటికీ ఈ జంట మాత్రం స్పందించడం లేదు. ఇక ఇటీవల వీరిద్దరు తమ బంధాన్ని శాశ్వతం చేసుకోవడానికి అక్టోబర్‌లో నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. అయితే ఈ ఎంగేజ్‌మెంట్ గురించి రష్మిక, విజయ్ ఎక్కడా మాట్లాగలేదు. అలాగే అధికారిక ప్రకటన కూడా చేయలేదు. అయినప్పటికీ ఎన్నో వార్తలు వస్తున్నాయి. ఈక్రమంలోనే రష్మిక చేతి రింగ్‌తో నిశ్చితార్థం పుకార్లు మరింత పెరిగాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న ఈ జంట మాత్రం పెళ్లిపై ఎలాంటి హింట్ ఇవ్వడం లేదు. ఇద్దరు సైలెంట్‌గా ఉంటూ పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.ఈక్రమంలో.. తాజాగా, విజయ్, రష్మిక పెళ్లి డేట్ ఫిక్స్ అయినట్లు పలు పోస్టులు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. రాజస్థాన్‌లోని అందమైన ఉదయ్‌పూర్‌లో కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఈ వివాహ వేడుక జరగనున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 26న రష్మిక, విజయ్ దేవరకొండ ఏడడుగులు వేయబోతున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే గతంలో కూడా ఇలాంటి పెళ్లి డేట్ వార్తలు చాలాసార్లు వచ్చి, అవననీ రూమర్లగానే మిగిలిపోయాయి. ఇక ఈ సారి కూడా అలాగే జరుగుతుందని కొందరు అంటేంటే.. మరికొందరు మాత్రం కచ్చితంగా పెళ్లి చేసుకుంటారని చర్చించుకుంటున్నారు.



## 'జననాయగన్' ఈవెంట్‌తో
# విజయ్ సరికొత్త రికార్డు!




తమిళ స్టార్ హీరో విజయ్ మరోసారి తన అపారమైన క్రేజ్‌ను నిరూపించుకున్నారు. ఆయన ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'జననాయగన్' మూవీకి సంబంధించిన ఈవెంట్ డిసెంబర్ 27న మలేషియాలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏకంగా 85 వేల మందికి పైగా అభిమానులు హాజరుకావడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా హాట్ టాపిక్‌గా మారింది. ఒక సినిమా ఈవెంట్‌కు ఇంత భారీ సంఖ్యలో జనసమూహం రావడం అరుదైన విషయం. ఈ భారీ హాజరుతో 'జననాయగన్' ఈవెంట్ అధికారికంగా మలేషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకుంది. ఒక భారతీయ నటుడి సినిమా ఈవెంట్‌కు ఇంత పెద్ద సంఖ్యలో అభిమానులు చేరడం అక్కడి రికార్డుల చరిత్రలోనే ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. దీంతో విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ అంతర్జాతీయ స్థాయిలో ఎంత బలంగా ఉందో మరోసారి స్పష్టమైంది. ఇది కేవలం ఒక సినిమా ప్రమోషన్ కార్యక్రమం కాకుండా, విజయ్ అభిమానుల కోసం ఒక భావోద్వేగ వేడుకలా మారింది. ఇక సోషల్ మీడియాలో ఈ ఈవెంట్‌కు సంబంధించిన వీడియోలు, ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇది సినిమా ఈవెంట్ కాదు.. ఒక ఉద్యమం, విజయ్ అంటే క్రేజ్ కాదు, బ్రాండ్ అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా 85 వేల మంది హాజరు అనే సంఖ్య అభిమానుల్లో మరింత గర్వాన్ని నింపుతోంది. మొత్తానికి జననాయగన్ ఈవెంట్‌తో దళపతి విజయ్ మరోసారి తన స్టార్ పవర్ ఏంటో ప్రపంచానికి చూపించారు.

# ఈ ఏడాది అతి పెద్ద 'హిట్' ఓజీ కాదు

ఏడాది చివరికి వచ్చేశాం. ఈ సమయంలో ఈ సంవత్సరంలో వచ్చిన సినిమాల మీద సమీక్ష జరుపుకోవడం, ఏది అతి పెద్ద హిట్ అని చర్చించుకోవడం సినీ ప్రియులకు అలవాటే. ఈ ఏడాది పెద్ద సినిమాల సందడి ఆశించిన స్థాయిలో లేకపోవడం నిరాశ కలిగించిన విషయమే. ప్రభాస్, అల్లు అర్జున్, చిరంజీవి, నాగార్జున లాంటి పెద్ద హీరోలు లీడ్ రోల్ చేసిన సినిమాలేవీ ఈ ఏడాది రిలీజ్ కాకపోవడం నిరాశ కలిగించిన విషయం. జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్లో 'వార్-2' చేసినా అందులో ఆయనది హీరో పాత్ర అని చెప్పలేని పరిస్థితి. రామ్ చరణ్‌కు 'గేమ్ చేంజర్' చేదు అనుభవాన్ని మిగిల్చింది. పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో మురిపించినా.. 'హరిహర వీరమల్లు'తో చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నారు. బాలయ్యకు 'డాకు మహరాజ్' ఓ మోస్తరు ఫలితాన్నివ్వగా.. 'అఖండ-2' నిరాశనే మిగిల్చింది. వెంకటేష్ సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' అంచనాలకు మించి ఆడింది. నాని సినిమా 'హిట్-3' మంచి ఫలితాన్నే అందుకుంది. కానీ పెట్టుబడి-రాబడి కోణంలో చూస్తే ఈ ఏడాది బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'లిటిల్ హార్ట్స్' అనే చిన్న సినిమానే అనడంలో సందేహం లేదు.

ఈ చిత్రాన్ని కేవలం రూ.2.5 కోట్ల బడ్జెట్లో తెరకెక్కించారు. 'ఈటీవీ విన్' వారి బ్యాకప్‌తో 'నైంటీస్ మిడిల్ క్లాస్' దర్శకుడు ఆదిత్య హాసన్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశాడు. సాయిమార్తాండ్ డైరెక్ట్ చేశాడు. యూట్యూబర్ మౌళి, అప్ కమింగ్ హీరోయిన్ శివాని నగరం ఇందులో లీడ్ రోల్ చేశారు. పెద్దగా అంచనాలు లేకుండా రిలీజైన ఈ చిన్న సినిమా ఏకంగా రూ.40 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. షేర్ దాదాపు రూ.30 కోట్లు అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

మూడు వారాల పాటు బాక్సాఫీస్‌ను ఈ సినిమా షేక్ చేసింది. ఈ చిత్రాన్ని రిలీజ్ చేసిన బన్నీ వాసు, వంశీ నందిపాటిల పంట పండింది.



## అయ్యప్ప స్వామి దేవాలయానికి
# వంట పాత్రలు బహూకరణ

### జట్టి మంగ చందు పాత్రలు అందజేత



మంథని( ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్ జెట్టి చందు-మంగ దంపతులు వంట పాత్రలను మంగళవారం బహూకరించారు. ప్రతి ఏటా అయ్యప్ప దీక్ష పరుల కోసం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతిరోజు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుండడంతో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా రెండు పెద్ద వంట పాత్రలను తమవంతుగా అయ్యప్ప స్వామి దేవాలయానికి అందజేయడం జరిగిందని జెట్టి చందు-మంగ దంపతులు తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు ఓడ్నాల శ్రీనివాస్, నూకల శంకర్, ఆలయ నిర్వాహకులు మల్క రామారావు, ఎరుకల పోశం, జక్కుల చంద్రశేఖర్, ఎమ్ఎస్ రెడ్డి, వెంగళదాసు ఐలయ్య, గుండా రాజు దాసరి రాజేశం, జేజి బాబు, మియాపురం నందం, అయ్యప్ప దీక్ష పరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు గుడిష గట్టయ్య

### సర్పంచ్ కి సన్మానం చేసిన ఉద్యమకారుల సంఘం .



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారుడు సర్పంచిగా ఎన్నికవ్వడం చాలా సంతోషం అన్నారు అంతేకాకుండా కన్నాల గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దాలని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్స్ ను ప్రభుత్వం నెరవేర్చేలా ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా గుడిసె గట్టయ్య మాట్లాడుతూ ఉద్యమకారులందరూ నన్ను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఉద్యమకారులందరి తరపున నాకు దక్కిన సత్కారం గా భావిస్తున్నానని పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి ఉద్యమకారులకు రావాల్సిన ఉద్యమ ఫలాలను వచ్చే విధంగా ఉద్యమకారులందరినీ మంత్రి దగ్గరకు తీసుకువెళ్లి నెరవేర్చే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్ ,నియోజకవర్గ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి , తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి.డిగంబర్ ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న, వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య ,ఉద్యమ కారుడు తాటి బుచ్చయ్య గౌడ్ మంథని విద్యార్థి యువత అధ్యక్షులు కొండేల మారుతి బిజెపి నాయకుడు నార మల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# దుంపలకుంట దొంగతనం కేసును చేదించిన నిందితుడిని రిమాండ్ కు తరలింపు

### కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినిద్దీన్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుంపలకుంట ఎక్స్ రోడ్ వద్ద జరిగిన దొంగతనం కేసులను కుల్చారం పోలీసులు విజయవంతంగా చేధించారు.ఈ కేసులో నిందితుడిగా సంపంగి శివకుమార్ ఏ వడ్డే కుమార్, తండ్రి మల్లయ్య, వయసు 34 సంవత్సరాలు, వృత్తి లేబర్, నివాసం దుంపలకుంట గ్రామం, కొల్చారం మండలం, మెదక్ జిల్లాగా గుర్తించారు. ఇతడు చిన్నప్పటినుండి మద్యం మరియు చెడు వ్యసనాలకు బానిసై, గతంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి కేసులు నమోదై, సుమారు ఐదు నెలల క్రితం జైలు నుండి విడుదలైన అలవాటైన నేరస్తుడిగా గుర్తించారు.తేదీ 28.12.2025 నాడు రాత్రి సుమారు 12:00 గంటలకు, మద్యం సేవించిన అనంతరం, తన ఇంటి నుండి ఒక గడ్డపార తీసుకొని దుంపలకుంట ఎక్స్ రోడ్ వద్ద నాలుగు షాపుల తాళాలు పగులగొట్టి నగదును దొంగలించాడు. ఈ ఘటనలపై %జతీ.చీశ్.213/2025 ఴ 214/2025, ఖ/ంవష 331(4), 305 దీచీ% కింద కేసులు నమోదు చేయబడ్డాయి.తేదీ 30.12.2025 నాడు ఉదయం సుమారు 05:00 గంటలకు, కుల్చారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని, పంచుల సమక్షంలో అతని వద్ద నుండి రూ.18,500/- నగదు మరియు దొంగతనానికి ఉపయోగించిన సుమారు మూడున్నర అడుగుల పొడవు గల గడ్డపారను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని న్యాయస్థానానికి హాజరు పరచి రిమాండ్‌కు పంపించగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది అని కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహిద్దీన్ తెలిపారు.

### ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటా. బాటా.. అటాక్ ఆటలో ఆనందం
# బాటాలో బాధ అటాక్ తో అహాకారాలు

### నాలుగు మహిళాల వరల్డ్ కప్ లు

2014 అనగానే గుర్తొచ్చేది హుదూద్ తుఫాన్. 2020 అనగానే గుర్తొచ్చేది కరోనా కాలం యావత్తు ప్రపంచాన్నే అతలకుతలం చేసింది ఈ కరోనా మహ్మారి. ఎందరో అమాయకుల ప్రాణాలను బలితీసుకుంది. ఎందరినో అనాదల్ని చేసింది. మొత్తం ప్రపంచాన్ని కొద్ది రోజుల పాటు ఇంటికే పరిమితం చేసింది. ఎందరో నిరుద్యోగులయ్యారు. కరోనా మరణాలతో పాటు ఈ సమయంలో ఆకలి మరణాలు కూడా సంభవించాయి. ఇలా కొన్ని సంవత్సరాలకు కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. అలా 2025కు మంచి చెడులేంటో తెలుసుకుందామా..

**ఆట..**

యుగయుగాలుగా మహిళల వంటింటికే పరిమితమౌతున్న తరుణంలో మహిళలు వివిధ రంగాలలో తనదైన ముద్రను కైవసం చేసుకుంటున్నారు. 2025లో భారత్ లో క్రికెట్ ఆటలో పురుషులు చేయలేని గెలుపును మహిళలు ఛేదించారు. మహిళలు మహారాణులుగా మారి 2025లో నాలుగు వరల్డ్ కప్ లను భారత మహిళలు సంపాదించిపెట్టారు. నవంబర్ 2, 2025లో మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. నవీ ముంబైలో జరిగిన వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత మహిళలు దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి, మహిళా క్రికెట్ లో టీమిండియా ప్రపంచ ఛాపియన్గా నిలిచింది. డివై పాటిల్ స్టేడియంలో జిరిగిన క్రికెట్ లో భారత్ చాంపియన్ గా నిలిచింది. 47 ఏళ్ల నిరీక్షణ తర్వాత భారత్ మొదటి సారి చరిత్ర సృష్టించారు. దీనితో భారత మహిళల క్రికెట్ కి ఒక కొత్త చరిత్రాత్మక మైలురాయి క్రియేట్ అయింది. అండర్-19 టీ20 వరల్డ్ కప్ లోను బారత్ చరిత్ర సృష్టించింది. మహిళల అండర్ 19 ప్రపంచకప్ 2025 టైటిల్ సాధించింది. దీంతో వరుసగా రెండు సార్లు టీమిండియా టైటిల్ గెలుచుకుంది. తెలుగమ్మాయి త్రిషకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచింది. బౌలింగ్ లోనూ.. బ్యాటింగ్ లోనూ తనదైన రీతిలో అదరగొట్టింది ఈ తెలుగమ్మాయి. భారత అంధ మహిళ క్రికెట్ జట్టు తొలి టీ20 వరల్డ్ కప్ కైవసం చేసుకుంది. అంతే కాదు.. నవంరు 24లో భారత మహిళల కబడ్డీ జట్టు కూడా ప్రపంచ కప్ ను సొంతం చేసుకుంది.

**బాటా..**

తెలుగు రాష్ట్రాలలో కర్నూల్ బస్సు అగ్ని ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. కావేరి ట్రావేల్స్ బస్సు అగ్నికి ఆహుతి అయ్యింది. ఆక్టోబర 24న జరిగిన ఈ బస్సు ప్రమాదంలో 20 మంది చనిపోయారు. ఈ ప్రమాదంలో 20 మంది సజీవదహనమైన ఘటన యావత్ ప్రపంచాన్ని వణికించింది. 2025లో చాలా ప్రయాణాలు బాధను మిగిల్చాయి.. కొన్ని కుటుంబాలు చిన్నాబిన్నాం చేశాయి. నవంబరు 3 తెలంగాణా రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ దగ్గర కూడా ఘోరా రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సును టిప్పర్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తో సహా మొత్తం 19 మంది చనిపోయారు. అంతే కాదు ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెల్లు చనిపోయారు. ఇది తీరని బాధగా మిగిలిపోయింది. డిసెంబరు 25న తెల్లవారు జమున జరిగిన మరో అగ్ని ప్రమాదంలో కూడా 20 మంది సజీవ దహనమయ్యారు. ఇవే కాకుండా గుజరాత్ రాజదాని అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 270 మంది చనిపోయారు.

**అటాక్..**

భారత్ పాకిస్తాన్ విడిపోయిన నాటి నుంచి నేటి వరకు భారత్ పై ఉగ్రదాడులు జరుగుతునే ఉన్నాయి. కార్గిల్ లాంటి దాడులు కూడా జరిగాయి.. 2025లో ఏప్రిల్ 22న ప్రకృతికి మారుపేరైన పల్గాం నెత్తుటి తిలకం దిద్దుకుంది. ప్రకృతి అందాలను అస్వాదించడానికి వెళ్లిన పర్యటకులపై ఉగ్రవాదులు విచక్షణా రహితంగా దాడులు చేసి.. ఓ చిన్నారులను అనాధగా మారిస్తే.. మరో భారత మహిళను వితంతువుగా మార్చారు. కొత్తగా పెళ్లైన జంటపై ఉగ్రవాదుల దాడికి యావత్ భారత్ ఆగ్రహానికి గరైంది. దీంతో ఉగ్రదాడికి ప్రతికారంగా భారత్ ఆపరేషన్ సిందూరా చేపట్టింది. కశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై త్రివిధ దళాల సమన్వయంతో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విరుచుకుపడింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులను ఇండియన్ ఆర్మి మట్టి కలిపింది.

**ఢిల్లీలో బాంబు పేలుడు**

నవంబరు 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఒక కారు పేలీ 13 మంది మరణించారు. 20 మందికి పైగా గాయపడ్డారు. ఆపరేషన్ సిందూర అనంతరం ఇలాంటి దాడేదో జరుగుతుందని



భారత్ కి తెలుసు కాబట్టీ తగిన జాగ్రత్తలో ఉన్నప్పటికీ ఈ ప్రమాదం జరిగింది. 2025 సంతోషాలతో పాటు దు:ఖాలను కూడా తన కాలగర్భంలో దాచుకుని వెళ్తుంది. రాబోయే 2026 కొత్త సంవత్సరమైన మానవ మనుగడకు సంతోషాల ఆలయం కావాలని కోరుకుందాం.



అమీనా కలందర్
కవిరత్న.. సీనియర్ జర్నలిస్టు

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి.

### పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్%-%12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ. డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.ఆపరేషన్ స్మైల్%-%12 కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పని చేస్తున్న పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టుబడిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, అనాథ పిల్లలను కేర్ హోమ్‌లకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి ఏటా జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని




అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్, ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, జిల్లా డీడబ్ల్యూఓ హిమ భార్గవి, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్‌మెంట్ డీసీపీవో సత్యేంద్ర ప్రసాద్, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలపై ఆర్డీఓను కలిసిన నీలోజిపల్లి సర్పంచ్ భాస్కర్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారంవేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాధాభాయిని కలిసి మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. నిర్వాసితుల పునరావాసం, నష్టపరిహారం, మౌళిక సదుపాయాల కల్పనలో జాప్యంపై ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాధాభాయి తక్షణమే స్పందిస్తూ, మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, త్వరలోనే పరిష్కార దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు
## మనోహర్ రెడ్డి పరామర్శ - ప్రగాఢ సంతాపం



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లో మరణించిన సయ్యద్ సాదిక్ భౌతిక కాయానికి, శాత్రాజు పల్లెలో మరణించిన బాలసాని రాములు గౌడ్ భౌతిక కాయానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులర్పించి, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట నాయకులు మ్యాకల శ్రీనివాస్,గుడిసె సదానందం,అంజాత్ పాషా,షేక్ ఇమామ్, గౌస్ బాబా,ఉమర్, ఇంతియాజ్, ఐత వెంకటేశం, వనపర్తి పర్ష రాములు,వికృర్తి సాయి తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యలు
## పరిష్కరించాలని వినతిపత్రం అందజేత

### - కొదురుపాక సర్పంచ్ : డాక్టర్ కత్తెరపాక మంజుల - సుధాకర్




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,కొదురుపాక గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల - సుధాకర్ ఆధ్వర్యంలో సెస్ ఏఈ ప్రశాంత్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ డాక్టర్ మంజుల - సుధాకర్ మాట్లాడుతూ, కొదురుపాక గ్రామ రింగ్ రోడ్డు వద్ద అవసరమైన విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ఇండ్ల మీదుగా వెళ్లుతున్న విద్యుత్ తీగలకు సైడారం ఏర్పాటు చేయడం, అలాగే వైకుంఠధామంలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం సింగిల్ ఫేస్ విద్యుత్ మంజూరు చేయాలనే అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించినట్లు తెలిపారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు త్వరితగతిన స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.వారి వెంట పలువురు స్థానిక నాయకులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గులాబీ పోటు

- సెక్రటేరియట్‌లో మారని పేషీల అధికారులు, సిబ్బంది
- బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన యధావిధిగా కొనసాగుతున్న వైనం
- మంత్రుల పేషీలో ప్రజలకు మంచినీళ్లు కూడా ఇవ్వని సిబ్బంది
- కాంగ్రెస్ పాలనలో మార్పు రావాలి, సెక్రటేరియట్ లో అధికారులను, సిబ్బందిని మార్చాలి
- మంత్రుల పిఏలు, పిఆర్ఓ లు ప్రజలను పట్టించుకోరు ఫోన్లు ఎత్తరు, సమాచారం ఇవ్వరు
- కోవర్టులుగా కొంతమంది అధికారులు, సిబ్బంది



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా సెక్రటేరియట్‌లోని మంత్రుల కార్యాలయాల పనితీరులో మాత్రం ఆశించిన మార్పు అసలు కనిపించడం లేదన్న విమర్శలు బలపడుతున్నాయి. ప్రజా పాలనకు పెద్దపీట వేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇది పరీక్షగా మారుతోంది. మంత్రులు మారినా, వారి పేషీల్లో పనిచేస్తున్న సిబ్బంది, పీఏలు, పీఆర్వోలు అదే తీరుతో కొనసాగుతుండటం ప్రజల ఆవేదనకు కారణమవుతోంది. సెక్రటేరియట్‌కు వచ్చే సామాన్యులు తమ సమస్యలు వినిపించేందుకు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని వాపోతున్నారు. పిఏలకు, పిఆర్వోలకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తరని వాళ్ళు మంత్రుల కంటే బిజీగా ఉన్నట్లు



వ్యవహరిస్తున్నారని ఒకవేళ ఫోన్ ఎత్తిన సరేనా సమాధానం ఉండదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పీఏల వైఖరిపై ఆరోపణలు..

మంత్రుల వ్యక్తిగత సహాయకులు (పీఏలు) ఓఎస్ డి లు ప్రజల ఫోన్లకు స్పందించకపోవడం, సమాచారం అడిగితే స్పష్టత ఇవ్వకపోవడం పరిపాటిగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అపాయింట్‌మెంట్ల విషయంలోనూ నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఇలా ఎన్ని ఆరోపణలు వచ్చినా పాలనలో మార్పు రావకపోవడం విడ్డూరంగా మారింది.

### పీఆర్వోల పనితీరు శూన్యమేనా.?

మంత్రుల కార్యాలయాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సిన పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్లు (పీఆర్వోలు) మీడియాతో సరైన సమన్వయం పాటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. చాలామంది రిపోర్టర్లతో సంబంధాలు పెట్టుకోకపోవడం, ప్రెస్ నోట్ల రూపకల్పనలో అనుభవ లోపం కనిపించడం వల్ల ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి సరిగ్గా వెళ్లడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. చాలామంది పిఆర్ఓలకు ప్రెస్ నోట్ రాయడం రాకపోవడంతో సరైన సందేహం కూడా సమాజానికి వెళ్లలేక పోతుంది.

### కనీస సౌకర్యాలు కరవు..

సెక్రటేరియట్‌లోని కొన్ని మంత్రుల కార్యాలయాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వచ్చే వారికి తాగునీరు, చాయ్%-%కాఫీ వంటి సాధారణ సౌకర్యాలు కల్పించలేని పరిస్థితి నెలకొనడం పరిపాలనా నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. సిబ్బంది ఖాళీగా కాలక్షేపం చేయడం తప్ప వచ్చిన ప్రజలకు తాగునీరు కాఫీ టీలు కూడా ఇవ్వకపోవడం అధికారులు కూడా వాళ్లకు చెప్పకపోవడంతో సెక్రటేరియట్ లో పూర్తి బాధ్యతారాహిత్యంగా మారింది పరిస్థితి.

### ప్రజల సొమ్ముతో పేషీల నిర్వహణ..

మంత్రుల కార్యాలయాల పేషీల నిర్వహణకు ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోందన్న సమాచారం ఉంది. అది ప్రజల సొమ్మే అయినప్పటికీ, అదే కార్యాలయాల్లో ప్రజలకు కనీస గౌరవం, సౌకర్యాలు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మంత్రులు, ముఖ్యమంత్రి సైతం ప్రజలను సెక్రటేరియట్ లోనే పట్టించుకోకుంటే ఇక రాష్ట్రంలో వాళ్ళ సమస్యలను ఎలా పట్టించుకుంటారు అన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

### గులాబీ పోటు' ఆరోపణ..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, సెక్రటేరియట్‌లో మాత్రం పాత పాలన ఛాయలు ఇంకా కొనసాగుతున్నాయన్న విమర్శలే 'గులాబీ పోటు'గా వినిపిస్తున్నాయి. పాత వ్యవస్థను యథాతథంగా కొనసాగిస్తే ప్రజా పాలన లక్ష్యం ఎలా సాధ్యమవుతుందన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఉన్న సిబ్బంది, అధికారులను ఇప్పటికీ మార్చకపోవడంతో కోవర్టులుగానే పనిచేస్తున్నారన్న విమర్శలు తీవ్రంగానే ఉన్నాయి.

ప్రజలకు నిజమైన మార్పు కనిపించాలంటే మంత్రుల కార్యాలయాల పేషీల్లో సమగ్ర ప్రక్షాళన, బాధ్యతాయుత పనితీరు, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యవస్థను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు. దీనిపై మంత్రులు, ముఖ్యమంత్రి ఎలా స్పందిస్తారో, ప్రక్షాణాల చేసి ప్రజలకు అనుకూలంగా మారుస్తారో లేక అలానే వదిలేస్తారో వేచి చూడాలి.

# నీ అయ్య ఆశయాలు ఎంత గొప్పవో సమాజానికి చెప్పాలే

- సమాధానం చెప్పకుండా చెప్పుతో కొట్టిస్తాననిపిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్ - ఆనాడు అన్నం పెట్టి ఆదరిస్తే జవాబు చెప్పకుండా తిట్టిపిస్తున్నడు
- దుద్దిళ్ల కుటుంబ చరిత్ర నాకు తెలిసినంత ఎవరికి తెలియదు - నన్ను చెప్పుతో కొడతానన్నోళ్లతోనే నిన్ను చెప్పుతో కొట్టిస్తా
- ఎమ్మెల్యేగా చిత్తుగా ఓడించిన నేనే...నీ కుటుంబ చరిత్ర చిట్టా విప్పుతా - రాజ్యాంగం పట్టుకుని సమాజ మేల్కొలుపుకు ప్రయత్నం చేస్తున్నా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ పరిధిలో పదే పదే మా తండ్రి ఆశయాల సాధన కోసమే పనిచేస్తున్నానని చెప్తున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మీ తండ్రి శ్రీపాదరావుకు నిజమైన వారసుడివి అయితే నీ తండ్రి ఆశయాలు ఏంటో ఈ సమాజానికి చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సవాల్ చేశారు. మంగళవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తండ్రి ఆశయాలంటే చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తానని చెప్పి ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడమేనా అనిప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండు రోజులకే ఇసుక బంద్ చేయిస్తానని మాట ఇచ్చి ఇప్పటి వరకు ఇసుక బంద్ చేయించకపోవడమేనా...యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి ఇప్పటి వరకు నలుగురికి ఉద్యోగాలు పెట్టించకపోవడమేనా తండ్రి ఆశయాలంటే అని ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ చెప్పిన మాటలను రికార్డు ప్రకారం అడిగితే సమాధానం చెప్పకుండా దొంగచాటున చీకట్లో వీడియోలు పెట్టించడం, చెప్పులతో కొట్టిస్తానని అనిపిస్తున్నాడని ఆయన అన్నారు. తనను తిట్టేవాళ్లంతా తనవాళ్లేనని తనకు తెలుసునని, వాళ్లు తనకు శత్రువులు కాదని కేవలం దుద్దిళ్ల కుటుంబమే తనకు శత్రువులన్నారు. మూడు ఓట్లు, మూడు వందల కుటుంబాలు ఉన్న దుద్దిళ్ల కుటుంబానికి 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం ఇస్తే ఆ కుటుంబం ఈ సమాజాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. 40ఏండ్లలో మా ఆకలి కష్టాలు తీర్చాలని, అర్థం కావాలని మా కన్నీళ్లు తుడువాలని పోరాటం చేస్తున్నామని, ఈ సమాజాన్ని మేల్కొల్పాలనే తపన పడుతుంటే తనను తనవాళ్లతో చెప్పులతో కొట్టిస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని, తాను ఊకదంపుడు బెదిరింపులకు భయపడనని, నేరుగా బాజాప్తా ప్రశ్నిస్తున్నానని అన్నారు. ఆనాడు శ్రీపాదరావు మరణిస్తే తాను దుద్దిళ్ల శ్రీధర్‌ను రాజకీయాల్లోకి తీసుకువచ్చి శ్రీధర్‌బాబు అని నామకరం చేసి రాజకీయ ఓనమాలు నేర్పించానని గుర్తు చేశారు. అన్నం పెట్టి ఆదరిస్తే ఈనాడు తనను చెప్పులతో కొట్టిస్తానని ఒకరితో బుద్ది చెప్పిస్తానని మరొకరితో తిట్టిపిస్తున్నాడని అన్నారు.ప్రజాస్వామ్యం విలువ, ఓటు విలువలు తెలిసిన వాళ్లు, దుద్దిళ్ల శ్రీధర్ మంచివాడు అనుకునే వాళ్లకు అర్థం కావాలని అంబేద్కర్ సాక్షిగా మాట్లాడుతున్నానని అన్నారు. తనకు దుద్దిళ్ల కుటుంబ చరిత్ర తెలిసినంతగా ఈ నియోజకవర్గంలో ఎవరికి తెలియదని, దుద్దిళ్ల శ్రీధర్ అన్నకు పిల్లలు కాకుండా ఉన్న విషయం, చిన్న చెల్లె సంసారం, మీ బార్యాభర్తల సంసారం, నీ తండ్రి చావు విషయాలు అని తెలుసునని, నీ తమ్ముడి బోగస్ కంపెనీలు ఎలా నడుస్తున్నాయో తెలుసునన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ మారకపోతే కుటుంబ చరిత్ర చిట్టా మొత్తం విప్పుతానని ఆయన స్పష్టం చేశారు. నన్ను చెప్పుతో కొట్టుతా అన్నోళ్లతోనే నిన్ను కొట్టించే వరకు విశ్రమించనని శపతం చేశారు. దుద్దిళ్ల శ్రీధర్‌పై 19వేల మెజార్టీతో చిత్తు చిత్తుగా ఓడించిన తనను చెప్పుతో కొట్టిస్తాననిపించడం ఎంత వరకు సమంజసమో సమాజం ఆలోచన చేయాలని, మాజీ ఎమ్మెల్యే స్థాయి నాయకుడినని, 35ఏండ్లుగా ప్రజాక్షేత్రంలో ఉన్న తనను తిట్టించడమేంటని ప్రశ్నించారు. తాను అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, తాను తుపాకి పట్టుకుని తిరుగడం లేదని రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నానని ఆయన వివరించారు.

ఆనాడు 900కోట్లు అని బదనాం చేసి ఇప్పటి వరకు 9రూపాయలు కూడా చూపించలేదని, తనను గుండా, రౌడీ మర్డరిస్ట్ అంటున్నారని, అలా అయితే ఈనాడు తనను ఎవరైనా చెప్పులతో కొడుతాననే ధైర్యం చేస్తారా అని ప్రశ్నించారు, ఈ సమాజాన్ని తాను పదేండ్లు ప్రేమించానని, నిజంగా దుద్దిళ్ల శ్రీధర్ అంటేనే భయపడుతున్నారనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు.

ప్రజల ఓట్లతో గెలిచినవాళ్లే ప్రజల ఆకలి కష్టాలు తీర్చుతారని, ఈ క్రమంలో తాను ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నానని, తన కంఠంలో తుది శ్వాస ఉన్నంత వరకు పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, ఆరెపల్లి కుమార్, పుప్పాల తిరుపతి. మాచేటి రాజు గౌడ్, బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి తగరం శంకర్ లాల్ వేల శ్రీనివాస్ వేల్పుల గట్టయ్య, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు కబ్జా

- శాటిలైట్ చిత్రాలు విడుదల చేసిన హైడ్రా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) చారిత్రక దుర్గం చెరువును కబ్జాదారులు ఎలా కబళించారో కళ్లకు కట్టే సాక్ష్యాలను హైడ్రా బయటపెట్టింది. ఒకప్పుడు 160 ఎకరాల విస్తీర్ణంతో అలరారిన ఈ చెరువు, నేడు 116 ఎకరాలకు ఎలా కుంచించుకుపోయిందో వివరిస్తూ 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్' సహకారంతో శాటిలైట్ చిత్రాలను విడుదల చేసింది. దశాబ్దాలుగా సాగిన ఈ ఆక్రమణల పర్వాన్ని ఈ చిత్రాలు స్పష్టంగా బట్టబయలు చేస్తున్నాయి. గోల్కొండ కోట నివాసులకు దాహార్తిని తీర్చిన ఈ 'సీక్రెట్ లేక్' నేడు కబ్జాల చెరలో చిక్కుకుంది. హైడ్రా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 1976 నాటికే దుర్గం చెరువులో 29 ఎకరాలు కబ్జాకు గురై 131.66 ఎకరాలకు తగ్గింది. ఆ తర్వాత 1995 వరకు సురక్షితంగా ఉన్నప్పటికీ, 1995 నుంచి 2000 మధ్య మరో 10 ఎకరాలు అన్యాక్రాంతమై 121 ఎకరాలకు పడిపోయింది. 2000 సంవత్సరం నుంచి నేటి వరకు మరో 5 ఎకరాలు కబ్జా కోరల్లోకి వెళ్లినట్లు శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. తాజాగా మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్ వైపు దాదాపు 5 ఎకరాల మేర జరిగిన ఆక్రమణలను హైడ్రా మంగళవారం విజయవంతంగా తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కబ్జాలను నిర్ధారించుకున్నారు. అక్కడ 10 నుంచి 15 మీటర్ల మేర మట్టిని చెరువులో డంప్ చేసి, ఆ స్థలాన్ని చదును చేసి భారీ పార్కింగ్ దందాను నడిపిస్తున్నారు. స్కూల్ బస్సులు, ఐటీ ఉద్యోగుల క్యాబ్‌ల పార్కింగ్ కోసం ఈ స్థలాన్ని వాడుతూ, నెలకు దాదాపు రూ.50 లక్షల వరకు అద్దెలు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

ఓ ప్రజాప్రతినిధి అండదండలతోనే ఈ వ్యవహారం నడుస్తోందని, ఆక్రమిత స్థలం తనదేనంటూ సదరు ప్రజాప్రతినిధి క్లైమ్ చేస్తున్నట్లు సమాచారం. ఎలాంటి భూ రికార్డులు లేకుండానే ఏళ్ల తరబడి ఈ దందా సాగుతోంది. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి కూడా ఈ ఆక్రమణలు అడ్డుగా మారాయి. మంగళవారం జరిగిన ఆపరేషన్‌లో హైడ్రా అధికారులు పార్కింగ్‌లోని వాహనాలను ఖాళీ చేయించి, ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేశారు. త్వరలోనే డంప్ చేసిన మట్టిని కూడా తొలగించి చెరువు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ రికార్డుల ఆధారంగా చెరువు పూర్తి విస్తీర్ణాన్ని పక్కాగా తేల్చే పనిలో హైడ్రా నిమగ్నమైంది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న
# పవన్ కల్యాణ్

- శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన



అమరావతి (ప్రశ్న న్యూస్) కోనసీమ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక అడుగు పడింది. జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, కోనసీమ జిల్లా కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, కోనసీమలోని కొబ్బరి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. ప్రత్యేకంగా, రాజోలు పర్యటనలో 45 రోజుల్లో సమస్యను పూర్తి చేయాలని హామీ ఇచ్చినప్పటికీ, 35 రోజుల్లోపే ఈ డ్రెయిన్ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపించింది. డ్రెయిన్ ఆధునికీకరణ ద్వారా జిల్లా అభివృద్ధిలో కొత్త దశ ప్రారంభంకానుంది. శంకరగుప్తంలోని వర్షకాల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఇది దోహదపడనుంది.

# అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల నియామకం

- అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరపున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588